జగన్ హయాంలో విప్లవాత్మక సంస్కరణలు

- అట్టహాసంగా జగనన్న సురక్ష కార్యక్రమం
- దరఖాస్తుదారులకు ధృవీకరణ పత్రాల పంపిణీ
- పాల్గొన్నఎమ్మెల్యేలు మేడా, కొరముట్ల, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్


చిన్నమండెంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్


సంబేపల్లె: పత్రాలను అందజేస్తున్న పీడీ మద్దిలేటి


వీరబల్లెలో ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి సమక్షంలో..


నందలూరు: సర్టిఫికెట్లను అందచేస్తున్న ఎంపీపీ


రాజంపేట టౌన్: సర్టిఫికెట్లను అందజేస్తున్న మేడా, పోలా


రైల్వేకోడూరు: పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

రాజంపేట రూరల్/రాజంపేట టౌన్/ఒంటిమిట్ట : రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. రాజంపేట మండలం మందరం గ్రామంతో తాళ్ల పాక గ్రామం, రాజంపేట పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో, ఒంటిమిట్ట మండలంలోని చింతరాజుపల్లెలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నాడు సంక్షేమం కొందరికే దక్కేదని, ఇప్పుడు ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్నవారికి ధృవీకరణ పత్రాలను అందించారు.

జగనన్న సురక్ష.. శ్రీరామ రక్ష
– జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం శ్రీరామ రక్ష అని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బోరెడ్డిగారిపల్లె, చిన్నమండెం-2 గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లను ఎటువంటి రుసుము లేకుండా ప్రభుత్వం అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిటందన్నారు. అనంతరం 471 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు జేసీ అందజేశారు.

రాయచోటి టౌన్ : జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు అందజేసినట్లు ప్రత్యేక అధికారి రాయచోటి నియోజక వర్గ ఆర్‌డీఓ రంగాస్వామి తెలిపారు. శనివారం రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష పథకం ద్వారా 485 సర్టిఫికెట్లు అందజేశామని చెప్పారు.

సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి, నిజమైన అర్హులకు న్యాయం జరిగే విధంగా 11 రకాల సేవలను ఉచితంగా జగనన్న సురక్ష ద్వారా ఇస్తున్నామని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఏరాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థ పెట్టి ఇంటింటికి వెళ్లి వలంటీర్లు ప్రజల సమస్యలను తెలుసుకొని రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు.

అందరికి లబ్ధి చేకూర్చడమే లక్ష్యం
– ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు/చిట్వేలి : రాష్ట్రంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఉండి అందనివారిని గుర్తించి లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని బొజ్జవారిపల్లె, అనంతరాజుపేట, చిట్వేలి మండలంలోని మార్గోపల్లి, మైలపల్లి గ్రామ సచివాలయాలలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం ధృవీకరణ పత్రాలను అందజేశారు.

నందలూరు(రాజంపేట) : మండలంలోని నాగిరెడ్డిపల్లె, పాటూరులో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. అరవపల్లె షాదీఖానాలో సర్పంచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్షకు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణలు హాజరైయ్యారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమన శంకర్‌రెడ్డి, నడివీధి సుధాకర్, సయ్యద్ అమీర్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వీఆర్‌ఓ రాజు, గుణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, రాయచోటి ఆర్డీఓ రంగస్వామిలు అన్నారు. శనివారం మండలంలోని కుమ్మరపల్లె, గువ్వలచెరువు గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

గాలివీడు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ సచివాలయంలో సర్పంచ్ దీప్తి వెంకటాద్రిల ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

వీరబల్లె (రాయచోటి టౌన్): జగనన్న సురక్ష అందరికీ రక్షగా నిలుస్తుందని వీరబల్లె మండల ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి అన్నారు. శనివారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో మండల పరిధిలోని గడికోట గ్రామంలోని దిగువ రాచపల్లెలో లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన సర్టిఫికెట్లు అందజేశారు.

సంబేపల్లె : ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ।జగనన్న సురక్ష॥ కార్యక్రమం పేదవారికి రక్షణగా నిలుస్తుందని జిల్లా డ్వామా పీడీ మద్దిలేటి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా సాగుతోందన్నారు. అనంతరం ఆర్‌డీఓ రంగస్వామి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు.

లక్కిరెడ్డిపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అనంతపురం గ్రామ సచివాలయంలో వలంటీర్లు, గ్రామ ప్రజలతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశంను నిర్వహించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

యజ్ఞంలా జగనన్న సురక్ష

ఓబులవారిపల్లె : యజ్ఞంలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఏపీ టీడీసీ డైరక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా చిన్నంపల్లి గ్రామంలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రజలకు పత్రాలు అందజేశారు.


లక్కిరెడ్డిపల్లెలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో


గాలివీడు: మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి


సిద్దవటం: సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం


రామాపురం: సర్టిఫికెట్లను అందిస్తున్న ఆర్డీఓ రంగస్వామి


ఓబులవారిపల్లె: పత్రాలను అందజేస్తున్న సాయికిషోర్ రెడ్డి

క్లుప్తంగా

రాయచోటికి ప్రభుత్వ మైనార్టీ ఐటీఐ కళాశాల

రాయచోటి : ప్రభుత్వ మైనార్టీ ఐటీఐ కళాశాల రాయచోటికి మంజూరు అయ్యిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన సాక్షితో మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించడంతోపాటు నిధులు మంజూరునకు ఆర్థికశాఖ అనుమతి కోరిందన్నారు. రాయచోటితోపాటు కర్నూలు జిల్లాలోని ఆదోనికి కూడా మైనార్టీ ఐటీఐని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కళాశాల నిర్వహణకు అవసరమైన ఫర్నీచర్ తదితర సాధనాల కొనుగోలు నిమిత్తం రూ. 845.89 లక్షలతో ఆర్థికశాఖ అనుమతికి ప్రభుత్వం నివేదికలు సమర్పించిందన్నారు. అనుమతులు రాగానే కళాశాల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

బీమాపై ఫిర్యాదులను తెలియజేయండి


రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లెలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ – 2022 ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్, సోషల్ ఆడిట్‌ను ప్రదర్శించారా లేదా అని ఆరా తీశారు. రైతులతో మాట్లాడుతూ ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఈ నెల 4వ తేదీలోపు సంబంధించి రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్‌కి తెలియజేయాలని చెప్పారు. ఇన్సూరెన్స్ నగదు ఈ నెల 8వ తేదీన విడుదల చేస్తారని చెప్పారు. ఆయన వెంట పలువురు వ్యవసాయాధికారులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

నారసింహుడికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం : జల్లావాండ్లపల్లెలో వెలిసిన మండెం లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో మూలవిరాట్‌మూర్తిని పుష్పాలతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

3న గురుపౌర్ణమి వేడుకలు

సిద్దవటం : మండలం లోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ ఎదురుగా వెలసిన శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో ఈనెల 3వ తేదీన గురుపౌర్ణమి వేడుకలు జరుగునని ఆలయ నిర్వాహకుడు ఆవులరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన స్వామి వారికి కాగడాల హారతి, సుప్రభాతం, పంచామృతాభిషేకం, నవగ్రహ హోమం, తీర్థ ప్రసాదాల వినియోగం, మధ్యాహ్నం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

భూముల పరిశీలన

ఓబులవారిపల్లె : మండలంలోని జగనన్న కాలనీలకు సంబంధించి భూమిని రాజంపేట ఆర్డీఓ భాస్కర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న కాలనీలకు సంబంధించి లబ్ధిదారులు న్యాయం చేయాలని కోరగా సంబంధిత భూమిని పరిశీలించినట్లు ఆర్డీఓ అన్నారు. దాదాపు 40 మందికి 2004లో ఇంటిపట్టాలు ఇచ్చినట్లు గుర్తించామని, పూర్తిస్థాయి నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని, ఆయన ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, వీఆర్‌ఓ హరిబాబు, సర్వేయర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాక్, ఎన్‌బీఏ అక్రెడిటేషన్‌లపై అవగాహన

రాయచోటి అర్బన్ : పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు శనివారం నాక్, ఎన్‌బీఏ అక్రెడిటేషన్ ప్రాసెస్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్‌గా హాజరైన మునిరత్నం మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కళాశాల విద్యార్థులకు అత్యుత్తమ స్థాయి బోధన సౌకర్యాలను కల్పించడానికి నాక్, ఎన్‌బీఏ, అటానమస్ హోదాలు తప్పనిసరి అన్నారు. తద్వారా ఎక్కువగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కలిప్పించేందుకు వీలవుతుందన్నారు. అనంతరం నాక్, ఎన్‌బీఏ ప్రక్రియలోని వివిధ దశలు, గ్రేడింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఏడీ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ బాలాజీతో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

పెద్దమండ్యం: మండలంలో నాటుసారా స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయుడు శనివారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దేనేనాయక్ తండాకు సమీపంలో నాటుసారా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో దేనేనాయక్‌తండాకు చెందిన రమేష్‌నాయక్ పట్టుబడినట్లు చెప్పారు. ఇతని వద్ద 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

గాలివీడు : గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయం అధికారి అమీరుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మనం – మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్రంథాలయంలో అవసరమేర అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, పాఠకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గాలివీడు -2 సచివాలయం వద్ద గల ప్రభుత్వ భూమిలో గ్రంథాలయం నిర్మాణానికి అనుకూలంగా ఉందని రెజల్యూషన్ పాస్ చేయించాల్సిందిగా లైబ్రేరియన్ రామచంద్రనాయక్‌ను ఆదేశించారు. అంతేగాక గ్రంథాలయ అభివృద్ధికి సెస్ బకాయిలను ఇప్పించుకునే ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.

ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వండి

రాయచోటి అర్బన్ : జగనన్న కాలనీల్లో ఇళ్లను అన్నింటిని ప్రభుత్వమే పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బీకెఎంయు రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ కార్యాలయంలో బీకెఎంయు జిల్లా కౌన్సిల్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగోల మణి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ నవరత్నాలు కింద రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల పేరుతో 36 లక్షల ఇళ్లను మంజూరు చేశారన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి విపరీతంగా పెరిగిపోవడంతో ఆర్థికభారం కారణంగా ఇళ్ళు అసంపూర్తిగానే మిగిలిపోయాయన్నారు. ప్రభుత్వమే ఇళ్లను పూర్తిచేసి పేద లబ్ధిదారులకు అందచేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, తోపు కృష్ణప్ప, కేశం ప్రసాద్‌తో పాటు రాయచోటి, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె, రాజంపేట నియోజకవర్గాల బికెఎంయు నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవుల శేఖర్

జగన్ ప్రభుత్వంలో లంబాడాలకు పథకాలు



సంబరాలు జరుపుకొంటున్న లంబాడా నాయకులు

రాయచోటి టౌన్ : లంబాడా హక్కుల పోరాట సమితి వేడుకలు రాయచోటిలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం ఎదురుగా సమితి ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్య నాయక్‌ను స్మరించుకొంటూ కేక్‌ను కట్ చేశారు. అనంతరం సంఘం నాయకుడు జయన్న నాయక్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో లంబాడాలు ప్రభుత్వం నుంచి సంక్షేమ ఫలాలు పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

హంస వాహనంపై చెన్నకేశవుడు


హంస వాహనంపై చెన్నకేశవుడు

రాజంపేట : టీటీడీ ఆధ్వర్యంలో తాళ్లపాక చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం స్వామి వారిని హంస వాహనంపై కొలువుదీర్చి మాఢవీధుల గుండా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల మండలానికి వరం

గాలివీడు : రాష్ట్ర ప్రభుత్వం గాలివీడు మండలానికి జూనియర్ కళాశాలను మంజూరు చేయడం వరం లాంటిదని మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఎంపీపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిల సహకారంతో మండలానికి కళాశాల మంజూరు కావడంతో వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అలానే మండలానికి అవసరమైన డిగ్రీ కళాశాల, టీటీడీ కల్యాణ మండపాన్ని కూడా మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జూదరుల అరెస్ట్

పెద్దమండ్యం: జూదం ఆడుతున్న ఆరుగురిని శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయుడు తెలిపారు. వివరాలు.. బండమీదపల్లె పంచాయతీ అంగదాలవారిపల్లె వద్ద జూదం ఆడుతున్నారన్న సమాచారంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. రూ. 5230 నగదును స్వాధీనం చేసుకున్నారు.

వైఎస్సార్ ఉచిత పంటల బీమా మంజూరు

సిద్దవటం : 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి, సిద్దవటం మండలానికి వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి ఉల్లి, పత్తి కంది, బత్తాయి పంటలకు రూ.26, 29,704 ఉచిత పంటల బీమా మంజూరు చేసినట్టు వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి, ఉద్యాన అధికారి జయభరత్‌రెడ్డిలు తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో శనివారం గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్నీ రైతు భరోసా కేంద్రాల్లో రైతుల జాబితాను సామాజిక తనిఖీ నిర్వహించాలని ఆర్బీకే సిబ్బందికి సూచించారు. ఈ నెల 8వ తేదీన ఉచిత పంటల బీమా మొత్తాలను రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. అంతేగాక మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు డీఏపీ, యూరియా, అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రమేష్‌రెడ్డి

ఉపాధినిచ్చే కోర్సులను అభ్యసించాలి

రాజంపేట టౌన్ : విద్యార్థులు సాధారణ కోర్సుల తోపాటు ఉపాధినిచ్చే సర్టిఫికెట్ కోర్సులను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పురుషోత్తం తెలిపారు. ఏపీ కల్చర్ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డు గ్రహీత ఆకేపాటి వరప్రసాద్‌రెడ్డితో కలిసి ప్రిన్సిపాల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోర్సు కో–ఆర్డినేటర్, జువాలజీ అధ్యాపకులు డాక్టర్ ఎస్.చంద్రమోహన్, బాటనీ హెడ్ డాక్టర్ ఆదినారాయణ, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ హనుమంతరావు, ఫిజిక్స్ అధ్యాపకులు ఎస్.ఎం.భాషా, జువాలజీ అధ్యాపకులు కె.జనార్దన, బీ.సునీల్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థికి సర్టిఫికెట్ అందచేస్తున్న పురుషోత్తం, ఆకేపాటి వరప్రసాద్‌రెడ్డి

బ్రహ్మోత్సవాలలో మెరుగైన వైద్యసేవలందించాలి

నందలూరు(రాజంపేట) : నందలూరు సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఎస్‌సీ కృష్ణ అన్నారు. శనివారం నందలూరు సౌమ్యనాథాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల మందులను శిబిరంలో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తిన సకాలంలో వైద్య సేవలను అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.


వైద్య శిబిరాన్ని సందర్శిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

పేదలకు ఉచితంగా వైద్య సేవలందించాలి



సీనియర్ వైద్యులకు సన్మానం చేస్తున్న క్లబ్ సభ్యులు


వైద్యుడు ఎన్.ఆర్.భాస్కరరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

రాయచోటి అర్బన్ : రోటరీ క్లబ్ సభ్యులు శనివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులందరికి సన్మానం చేశారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ కూనా క్రిష్ణదేవరాయలు, జిల్లా అధికారి సయ్యద్ అష్రఫఅలీ, సెక్రటరీ పఠాన్ షౌకత్ అలీఖాన్‌లు పట్టణంలోని 29 మంది వైద్యులకు వారి వైద్యశాలలకు వెళ్లి సన్మానం చేశారు. వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీలైనంత మేరకు పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలంటూ కోరారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యుడు బయారెడ్డి మాట్లాడుతూ వైద్యాన్ని ఒక వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే మహాశక్తిగా వైద్యులంతా భావించాలన్నారు.

రాజంపేట ఐఎంఏ భవనలో..

రాజంపేట : రాజంపేట ఐఎంఏ భవన్‌లో శనివారం డాక్టర్స్‌డే ఘనంగా నిర్వహించారు. డా.బీసీరాయ్ జన్మదినం సందర్భంగా రాజంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రానాయుడు ఆధ్వర్యంలో ఐదుమంది సీనియర్ వైద్యులను ఘనంగా నిర్వహించారు. వారి చేసిన సేవలను కొనియాడారు. సన్మానంలో వైద్యులు సీ.సుధాకర్, పారాసుబ్బానాయుడు, విజయ్‌కుమార్, జయమ్మ శాంతకుమారిలు వున్నారు. కార్యక్రమంలో క్లబ్‌సెక్రటరీ నరసింహరాజు, కోశాధికారి నాగేశ్వర్‌చౌదరి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, రమేష్‌నాయుడు, రామచంద్రరాజు, నాసురుద్దీన్, వెంకటసుబ్బయ్య, సుబ్రమణ్యంరాజు, శంకరనాయుడు, డా.బాలరాజు, అబ్దుల్లా డా.సునిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లం గంగిరెడ్డి పుట్టినరోజు వేడుకలు


శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కొరముట్ల


శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

రైల్వేకోడూరు : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ సీనియర్‌నాయకులు కొల్లం గంగిరెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కొల్లం గంగిరెడ్డిని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు చేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : రైల్వేకోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి పుట్టినరోజు వేడుకలు మల్లెంవారిపల్లిలో ఘనంగా నిర్వహించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వేకోడూరు, చిట్వేలి, పెనగలూరు నాయకులు భారీ సంఖ్యలో వచ్చి కొల్లం గంగిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.